విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య
www.suryaa.news



# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్
3-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 181

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# టెన్త్ పరీక్షలు రద్దు?





## ఎస్సెస్సీ బోర్డును ఎత్తేయాలన్న విద్యా కమిషన్

- ఇంటర్ బోర్డుతో విలీనం చేయాలి
- 12వ తరగతిలోనే పరీక్షలు నిర్వహించాలి
- ఎప్ సెట్ నూ రద్దు చేయాలి.. ఇంటర్
- మార్కుల ఆధారంగానే ఇంజనీరింగ్ సీట్లు ఇవ్వాలి
- • టీచర్లకు ఆటోమేటిక్ పదోన్నతుల విధానం వద్దు
- ఉపాధ్యాయుల పనితీరుపై ఐదేళ్లకోసారి సమీక్ష..
- ఫెయిలైతే సర్వీసు నుంచి డిస్మిస్
- ప్రభుత్వానికి తెలంగాణ విద్యా కమిషన్ సిఫారసులు

తెలంగాణలో ఇకపై పదో తరగతికి బోర్డు పరీక్షలు ఉండవా? మొత్తంగా ఎస్సెస్సీ బోర్డే రద్దు కానుందా? ఇంటర్ బోర్డుతో ఎస్సెస్సీ బోర్డును విలీనం చేసి ఒకేసారి 12వ తరగతి పరీక్షలు నిర్వహిస్తారా? ఎప్ సెట్ ను కూడా రద్దు చేసి.. ఇంటర్లో వచ్చిన మార్కుల ఆధారంగానే ఇంజనీరింగ్ సీట్లు ఇస్తారా? అంటే.. ఈ విషయాల్లో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో తెలియదుగానీ.. సర్కారుకు తెలంగాణ విద్యా కమిషన్ చేసిన సిఫారసులు మాత్రం సంచలనం సృష్టిస్తున్నాయి.

( ప్రభాత సూర్య , తెలంగాణ బ్యూరో )

తెలంగాణలో విద్యా శాఖలో సంస్కరణలు తీసుకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆకునూరి మురళి చైర్మన్ గా ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ అనేక సిఫారసులు చేసింది. ప్రధానంగా.. 10, 11, 12వ తరగతుల్లో వరుసగా మూడేళ్లు బోర్డు పరీక్షలతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి ఉందని పేర్కొంది.ఎస్సెస్సీ బోర్డును రద్దు చేసి.. ఇంటర్ బోర్డుతో విలీనం చేయాలని కమిషన్ సూచించింది. అంతేకాకుండా.. కనీస ఉత్తీర్ణత మార్కులను పాఠశాల స్థాయిలో 35 నుంచి 45 శాతానికి, ఉన్నత విద్యా సంస్థల్లో 35 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని పేర్కొంది. విశ్వవిద్యాలయాల కార్యనిర్వాహక

2లో

# ఇరాన్ ప్రతీకార దాడులు ముమ్మరం

## లెబనాన్‌పై దాడిలో హిజ్బుల్ చీఫ్ మృతి




### సౌదీ వార్త 'అల్ హదత్' ధృవీకరణ

- సౌదీలో అతిపెద్ద చమురుశుద్ధి కేంద్రంపై దాడి
- ఇజ్రాయిల్ దాడుల్లో 550 మంది మృతి
- ఇరాన్ అధికారిక మీడియా వెల్లడి
- పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు
- శంషాబాద్ నుంచి పలు విమానాల రద్దు

లెబనాన్, ప్రభాత సూర్య .:పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ జ్వాలలు ఎగసిపడుతున్నాయి. లెబనాన్ లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ జరిపిన భీకరవైమానిక దాడుల్లో లెబనాన్ పార్లమెంట్‌లోని హెజ్‌బొల్లా బ్లాక్ అధిపతి మహ్మద్ రాడ్ మరణించారు. ఆయన మృతి చెందినట్లు సౌదీ అరేబియాకు

2లో



# నేడు చంద్రగ్రహణంతో యాదాద్రి ఆలయం మూసివేత

తిరుమలతో పాటు టిటిడి ఆలయాల మూత

మిగతా 2లో



# రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం

- అందుకోసం కలసికట్టుగా పనిచేద్దాం
- రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమం
- డిసిసి అధ్యక్షులు శిక్షణ శిబిరం ముగింపులో సిఎం రేవంత్

**వికారాబాద్, ప్రభాత సూర్య :** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల

2లో



# ఇగోలు పక్కన పెట్టి పనిచేయండి

- ఒక్కొక్కరు మరో పదిమంది లీడర్లను తయారు చేయాలి
- మార్ష్ ఆర్ట్స్ రూపంలో క్లాస్ చెప్పిన రాహుల్ గాంధీ
- రాహుల్‌ను ప్రత్యేకంగా కలిసిన సీతక్క

వికారాబాద్: ఇగోల కంటే పార్టీ ముఖ్యమని స్పష్టం రాహుల్ గాంధీ

# క్రీడాకారులకు ఆర్థిక సాయం

- ఇతర ప్రోత్సాహకాల అందచేత
- క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉన్నాం
- ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వం అండ
- మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష



# ప్రజాభిప్రాయం మేరకు నడుచుకోవాలి



- ప్రభుత్వ సేవల్లో లోపం రాకుండా చూడాలి
- బాణాసంచా ప్రమాదంపై శివకాశికి వెళ్లి స్టడీ
- అధికారులకు సిఎం చంద్రబాబు సూచన

**అమరావతి ప్రభాత సూర్య :** ప్రభుత్వ సేవలపై ప్రజలు సంపూర్ణంగా సంతృప్తి చెందాల్సిందేనని,

# తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం..

## ఈసారి ఎండలు మామూలుగా ఉండవు!

- తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతాయన్న ఐఎండీ
- సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పుల ప్రభావం
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 45 డిగ్రీలు దాటే అవకాశం
- తమిళనాడులోనూ మూడు నెలల పాటు ఎండల తీవ్రత

# పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో పడగొడతాం

## కాంగ్రెస్ సర్కార్‌కు బండి సంజయ్ వార్నింగ్

- గాంధీ విగ్రహం పేరుతో పేదల ఇళ్లు కూల్చివేస్తున్నారన్న బండి సంజయ్
- తాము అధికారంలోకి వచ్చాక పెద్దల ఇళ్లను కూల్చివేస్తామని హెచ్చరిక
- మూటల కోసమే రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చారని విమర్శ

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం పేదల ఇళ్లను కూల్చివేయడంపై కేంద్ర





# గల్ఫ్ దేశాల నేతలతో ప్రధాని మోదీ సంప్రదింపులు

న్యూఢిల్లీ: అమెరికా-ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ దేశాల నేతలతో

# నేడు చంద్రగ్రహణంతో యాదాద్రి ఆలయం మూసివేత

(మొదటి పేజీ తరువాయి)

**యాదగిరిగుట్ట, ప్రభాత సూర్య :** ఈ నెల 3న సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని మూసివేస్తున్నట్టు ఆలయ ఈవో భవానీశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా ప్రధానాలయంతో పాటు ఉపాలయాలు, అనుబంధ దేవాలయాలలో ఉదయం 7 గంటలలోపు సుప్రభాత, నిజాభిషేకం, అర్చనలు ముగించి మూసివేస్తామని వెల్లడించారు. 4వ తేదీన ఉదయం 3 నుంచి 5.30 గంటల వరకు ప్రధానాలయంతో పాటు ఉపాలయాలను తెరిచి గ్రహణ దోష పరిహారార్థం సంప్రోక్షణ, ఆలయ శుద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం సుప్రభాతం, తిరువారాధన, బాలబోగం, ఆరగింపు, నిజాభిషేకం నిర్వహించి, ఉదయం 8.45 గంటలకు ఉభయ దర్శనాలను ప్రారంభిస్తామని చెప్పారు. చంద్రగ్రహణం సందర్భంగా స్వామివారి సన్నిధిలో రేపు జరిగే హోలికోత్సవాన్ని సోమవారం సాయంత్రం నిర్వహిస్తామని ప్రకటించారు.

# క్రీడాకారులకు ఆర్థిక సాయం

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. 2026-2027 బడ్జెట్ లో క్రీడాకారులకు ఆర్థిక సహాయం, ఇతర వసతులపై డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆ రాష్ట్ర ప్రభుత్వం నూతన క్రీడా పాలసీ తీసుకు వచ్చి క్రీడలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను ఆటల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు. అందులో భాగంగా క్రీడా శాఖకు 2026-2026 బ్జడెట్ లో అధిక నిధుల కేటాయింపుతో పాటు, క్రీడాకారులకు ఆర్థిక సహాయంపై అధికారులతో చర్చించారు. ఒలంపిక్, పారా ఒలంపిక్, అంతర్జాతీయ, జాతీయ ఆటల పోటీల్లో పతకాలు సాధిందించిన వారికి ఆర్థిక సహాయం అందించేలా బ్జడెట్ లో కేటాయింపులు ఉండేలా ప్రతిపాదనలు పంపాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పాఠశాల విద్య నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ఆటల్లో ప్రతిభ కనబరుస్తున్న వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ ప్రోత్సహంతోనే విద్యార్థి, యువకులు క్రీడల్లో రాణిస్తారని మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు. క్రీడాకారులకు ఇచ్చే పారితోషికాలపై విధివిధానాలు రూపొందించాలని, వాటిని నిష్పక్షపాతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఓఆ సోనీ బాలాదేవి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం

(మొదటి పేజీ తరువాయి)

డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం మనమంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మోడీ వల్ల దేశానికి తీరని నష్టం జరుగుతోందన్నారు. రాషహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమమని అన్నారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు చేయలేదన్నారు. గతంలో ప్రజాసమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఈ 19 ఏళ్లలో జడ్పీటీసీ నుంచి తాను సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో పార్టీ పదవులు సైతం నిర్వహించానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను మంచి అనుభవం పొందానన్నారు. తనపై అనేక కేసులు పెట్టారని.. పరువు నష్టం దావాలు కూడా వేశారని పేర్కొన్నారు. దేశం కోసం, తమ కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరుతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని వివరించారు. ఐదేళ్లు చేసిన పోరాటాల వల్ల రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నేత అయ్యారని వివరించారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. దేశంలో అనేక సమస్యలపై రాహుల్ గాంధీ పోరాటం చేశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఇచ్చిన నేతగా సోనియా పేరు చిరస్థాయిగా ఉంటుందని అన్నారు. త్యాగాలు చేసిన కుటుంబం వారిదని అన్నారు.

# టెన్త్ పరీక్షలు రద్దు?

(మొదటి పేజీ తరువాయి)


పునర్నిర్మించాలని, చైర్మన్‌గా వీసీ, వైస్ చాన్సలర్ నియామకానికి మాజీ సీఎస్, ముగ్గురు రిటైర్డ్ వీసీలతో సెర్చ్ కమిటీ నియమించి ఎంపికను పారదర్శకంగా చేపట్టాలని సూచించింది.

**టీచర్ల ఆటోమేటిక్ ప్రమోషన్లు రద్దు?**

ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రస్తుతం ఉన్న ఆటోమేటిక్ ప్రమోషన్ల విధానాన్ని రద్దు చేయాలని, పనితీరు ఆధారంగానే పదోన్నతులు కల్పించాలని విద్యా కమిషన్ ప్రతిపాదించింది. కొత్తగా నియమితులయ్యే ఉపాధ్యాయుల పనితీరును ప్రతి ఐదేళ్లకోసారి సమీక్షించాలని, మెరుగుపడని పక్షంలో వారిని సర్వీసు నుండి తొలగించాలని పేర్కొంది. విద్యా విధానం పూర్తిగా విద్యార్థి కేంద్రంగా ఉండాలని, నర్సరీ నుంచే ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని సూచించింది. ఒకటో తరగతి నుండి తెలుగు/ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ భాషలతో త్రిభాషా సూత్రాన్ని అమలు చేయాలని పేర్కొంది.

**నివేదికలోని మరిన్ని కీలక అంశాలివే..!**

నర్సరీ నుంచి ఐదో తరగతి వరకు ప్రైమరీ బీఎడ్,



6-12వ తరగతి వరకు సెకండరీ బీఎడ్ ప్రవేశపెట్టాలి. డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ రద్దు చేయాలి.అన్ని పాఠశాలల్లో త్రిభాషా సూత్రం అమలు చేయాలి. తెలుగు/ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ బోధించాలి. నర్సరీ నుంచి యూనివర్సిటీ వరకు బోధనా మాధ్యమం ఇంగ్లిష్ ఉండాలి. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో నర్సరీ, యూకేజీ, ఎల్‌కేజీ ప్రవేశపెట్టాలి. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, సిబ్బంది నియామకం, వసతుల కల్పన, పర్యవేక్షణకు పాఠశాల జిల్లాలను ఏర్పాటు చేయాలి. మధ్యాహ్న భోజనానికి ప్రతి వారం చెల్లింపులు చేయాలి. అంచనాలు, చెల్లింపులకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించాలి. ఐఐటీ, జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్లు, హాస్టళ్ల నియంత్రణకు ప్రత్యేక చట్టం చేయాలి. వాటికి ప్రత్యేక అనుమతులు తప్పనిసరి చేయాలి. విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఎయిడెడ్ పాఠశాలలు, కాలేజీలు వ్యాపార కేంద్రాలుగా మారాయి. వాటిని రద్దు చేసి ప్రభుత్వంలో విలీనం చేసుకోవాలి. పాలిటెక్నిక్, ఐటీఐలతో ఉద్యోగాలు పొందే వారి సంఖ్య తక్కువగా ఉంది. ఆ కోర్సులు పూర్తవగానే ఉద్యోగం లభించేలా వీటిని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి అనుబంధంగా మార్చాలి. జాతీయ విద్యా విధానంలో కొన్ని మంచి నిర్ణయాలు కూడా ఉన్నాయి. వాటిని అమలు చేయాలి. విద్యా హక్కు చట్టం ప్రస్తుతం 6-14 చిన్నారులకు అమల్లో ఉంది. దీనిని 3-18 ఏళ్ల వయస్కులకు అమలు చేయాలి. అన్ని రెసిడెన్షియల్ కాలేజీల విద్యా సంస్థలను ఒకే సంస్థగా చేయాలి. ఇందుకు తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీగా ఏకీకరించాలి. గిరిజన సంక్షేమ శాఖ కింద 1-5 తరగతులు నడుపుతున్న మినీ గురుకులాలలను రద్దు చేయాలి.

# తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం..

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండల తీవ్రత అత్యధికంగా ఉండనుందని స్పష్టం చేసింది. సాధారణంగా వేసవిలో ఉండే ఉష్ణోగ్రతల కంటే ఈసారి పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని, ముఖ్యంగా వడగాల్పుల రోజులు గణనీయంగా పెరుగుతాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. ఇప్పటికే ఫిబ్రవరి నెలలో 2001 తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదు కావడం, చలి తీవ్రత తక్కువగా ఉండటం రాబోయే కఠిన వేసవికి సంకేతాలని అధికారులు విశ్లేషిస్తున్నారు.

**తెలంగాణ, ఏపీల్లో పరిస్థితి ఇలా..**

ఈ వేసవిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వడగాల్పులు వీచే రోజుల సంఖ్య 3 నుంచి 15 రోజుల వరకు, కొన్ని ప్రాంతాల్లో అంతకంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలంగాణలోని ఉత్తర జిల్లాలపై సూర్యుడు నిప్పులు చెరిగే ప్రమాదం ఉంది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మెదక్, సిద్దిపేట్, హనుమకొండ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌ను దాటే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల పైనే నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఎన్సో న్యూట్రల్ పరిస్థితులు ఏర్పడుతుండటంతో వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

**ఆరోగ్య భద్రత ముఖ్యం**

తీవ్రమైన ఎండల కారణంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు బయట తిరగడం తగ్గించుకోవాలని ఐఎండీ సూచించింది. పెరిగే ఉష్ణోగ్రతలు ప్రజల ఆరోగ్యంపైనే కాకుండా నీటి వనరులు, విద్యుత్ డిమాండ్‌పైనా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక సంస్థలు నీటి ఎద్దడి తలెత్తకుండా, వడదెబ్బ మరణాలు సంభవించకుండా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది.

**తమిళనాడులో మిశ్రమ వాతావరణం**

మరోవైపు పొరుగున ఉన్న తమిళనాడులోనూ పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. అక్కడ కూడా మార్చి నుంచి మే వరకు మూడు నెలల పాటు తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ తెలిపింది. ముఖ్యంగా ఆ రాష్ట్ర ఉత్తర జిల్లాల్లో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు కానున్నాయి. అయితే, కోమరిన్ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో పశ్చిమ కనుమల ప్రాంతాల్లోని జిల్లాల్లో మాత్రం రాబోయే రెండు నుంచి ఐదు రోజుల పాటు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఇది స్థానికులకు కాస్త ఉపశమనం కలిగించవచ్చని వాతావరణ కేంద్రం పేర్కొంది. మిగిలిన ప్రాంతాల్లో మాత్రం పొడి వాతావరణంతో పాటు, చెన్నై వంటి నగరాల్లో ఉదయం వేళల్లో పొగమంచు కనిపించే అవకాశం ఉంది.

## గల్ఫ్ దేశాల నేతలతో ప్రధాని మోదీ సంప్రదింపులు

భారత ప్రధాని నరేంద్ర మోదీ చర్చలు జరుపుతున్నారు. గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన భారతీయుల భద్రతపై ఆందోళన నెలకొన్న తరుణంలో ప్రధాని మోదీ.. ఆ దేశాల నేతలకు ఫోన్లు చేసి చర్చిస్తున్నారు. ఈ యుద్ధం సెగ గల్ఫ్ దేశాలపై తీవ్రంగా ఉంది. ప్రధానంగా ఎనిమిది అరబ్ దేశాలపై పడింది. అమెరికా దళాలకు ఆశ్రయం కల్పించిన అరబ్ దేశాలను టార్గెట? చేస్తూ ఇరాన్ దాడులను ఉధృతం చేసింది. ఇది అమెరికాపై ప్రత్యక్ష ప్రభావం కంటే గల్ఫ్ దేశాలు అత్యంత ప్రభావితమవుతున్నాయి. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## ఇగోలు పక్కన పెట్టి పనిచేయండి

స్పష్టం చేశారు. పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షులు.. మరో పదిమందిని తయారు చేయాలని, పని చేస్తున్న వారిని గుర్తించాలని రాహుల్ గాంధీ వెల్లడించారు. ఇండియా ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐసీసీ అగ్రనేత వివరించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. అనంతగిరి హరితా రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. మార్షల్ ఆర్ట్స్ చేస్తూ డీసీసీ అధ్యక్షులకు క్లాస్ చెప్పారు రాహుల్. జియు జిట్సు అనే మార్షల్ ఆర్ట్‌లో మెళకువలను డీసీసీ అధ్యక్షులకు వివరించారు. మార్షల్ ఆర్ట్స్‌ను వ్యక్తిగత జీవితంలో అన్వయించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఐడియాలజీపై క్లాస్ చెప్పారు. నాయకులు తమ అహంకారాన్ని పక్కన పెట్టి పని చేయాలని రాహుల్ సూచించారు. పాకిస్థాన్‌కు చైనా మద్దతు ఇస్తోందని.. ఇరాన్ వెనక చైనా, రష్యా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మోదీ పూర్తిగా సరెండర్ అయ్యారని.. ట్రంప్‌కు వ్యతిరేకంగా మోదీ పని చేయలేరని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు ముగియడంతో వికారాబాద్ నుంచి హెలికాప్టర్‌లో శంషాబాద్ వెళ్లారు. అక్కడి నుంచి ఏఐసీసీ అగ్రనేత ఢిల్లీకి బయలుదేరి వెళతారు. ఇదిలావుంటే లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వికారాబాద్ పర్యటన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మర్యాదపూర్వకంగా కలిశారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లోని హరిత రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధప్రదేశ్ డీసీసీ అధ్యక్షుల 10 రోజుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఆయనతో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలోపేతంపై చర్చించినట్లు తెలిసింది.

## పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో పడగొడతాం

సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ సాకుతో సామాన్యుల ఇళ్లను కూలిస్తే, తాము అధికారంలోకి వచ్చాక పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తామని హెచ్చరించారు. గాంధీ విగ్రహం ఏర్పాటు చేసే సాకుతో వందలాది కుటుంబాలను రోడ్డున పడేయడం గాంధీ సిద్ధాంతాలకే విరుద్ధమని మండిపడ్డారు. గతంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన కాలేజీల కూల్చివేత విషయంలో విద్యార్థుల పరీక్షలను సాకుగా చూపిన ప్రభుత్వం... ఇప్పుడు ఖమ్మంలో కూల్చివేతలు చేస్తున్నప్పుడు ఇంటర్ విద్యార్థుల పరీక్షలు, భవిష్యత్తు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఒవైసీని ప్రసన్నం చేసుకోవడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని బండి సంజయ్ ఆరోపించారు. హిందువులను జైల్లో వేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, దీనికి ప్రజలంతా ఏకమై బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## ప్రజాభిప్రాయం మేరకు నడుచుకోవాలి

అధికారులు ఆ మేరకు కృషి చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అధికారుల తీరుపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకూడదని తేల్చిచెప్పారు. ఈ నెల నుంచి కనీసం 80 శాతం నుంచి 90 శాతం తగ్గకుండా పబ్లిక్ పర్సెప్షన్ ఉండాలని స్పష్టం చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనలో 'పబ్లిక్ పర్సెప్షన్' కు అధిక ప్రాధాన్యతని స్తున్నారు. సోమవారం ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌పై క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ..'పెన్షన్ల పంపిణీలో లోటుపాట్లు తలెత్తుతున్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఆర్టీసీ బస్సు సర్వీసులు బావున్నా.. ఆర్టీసీ బస్ స్టేషన్‌లో సౌకర్యాలు, ఔట్ సోర్సింగ్ సర్వీసులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలి.

# ఇరాన్ ప్రతీకార దాడులు ముమ్మరం

చెందిన ప్రముఖ వార్త 'అల్ హదత్' పేర్కొంది. దక్షిణ లెబనాన్ ప్రాంతంలోని హెజ్‌బొల్లా స్థావరాలపై సోమవారం ఇజ్రాయెల్ రక్షణ దళంవైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో మహ్మద్ రాడ్ (ఓనీరజీపపజీట ఖీజీజీట) మృతి చెందారు. ఈ ఉగ్రసంస్థకు చెందిన మరికొందరు ఉన్నతాధికారులు కూడా తమ దాడుల్లో మృతి చెందారని ఐడీఎఫ్ తెలిపింది. అయితే వారి వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకు 31 మంది మృతిచెందగా.. 149 మంది గాయపడినట్లు లెబనాన్ ప్రకటించింది. హెజ్‌బొల్లా నేతలు లెబనాన్ రక్షణ కంటే ఇరాన్ కోసం ఎక్కువ పని చేశారని, వారి చర్యలకు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఐడీఎఫ్ అధికారి రఫీ హెచ్చరించారు. మొదట హెజ్‌బొల్లా తమపై రాకెట్ దాడులకు పాల్పడడం వల్లే ప్రతి దాడులు చేశామని ఆయన తెలిపారు. మరోసారి వారు ఇటువంటి చర్యలకు దిగకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా.. లెబనాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, కీలక నేతల కార్యాలయాలపై దాడులు చేపట్టామన్నారు. హెజ్‌బొల్లా రాజకీయ, సైనిక విభాగాల్లో కీలక పాత్ర పోషించే రాడ్ మృతి ఆ సంస్థకు కోలుకోలేని దెబ్బని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. హెజ్‌బొల్లా ఆయుధాలను, కమాండ్ సెంటర్లను ధ్వంసం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ 'ఆపరేషన్ రోరింగ్ లయన్'ను వేగవంతం చేసింది. మరిన్ని దాడులు చేయడానికి ముందు దక్షిణ లెబనాన్‌లోని 50 గ్రామాలను ఖాళీ చేయాల్సిందిగా అక్కడి ప్రజలకు సూచించినట్లు ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు.


**ఇరాన్ ప్రతీకార దాడులు ముమ్మరం**

అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇప్పటికే అనేక భవనాలు, కీలక స్థావరాలు నేలమట్టం అయ్యాయి. అయితే తాజాగా సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన అరామ్‌కో రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి చేసినట్లు తెలుస్తోంది. రాస్ తనురాలోని ఈ రిఫైనరీపై షాహెద్-136 డ్రోన్‌తో దాడి చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీనికి సంబంధించిన దృశ్యాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్నాయి. ఈ దాడి ప్రభావం చమురు ధరలపై ఉంటుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మీడియా కథనం ప్రకారం.. సోమవారం ఇరాన్ అరామ్ కో రిఫైనరీపై దాడి చేసింది. ఈ దాడి కారణంగా చమురుశుద్ధి కేంద్రం వద్ద భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘటన నేపథ్యంలో రిఫైనరీని తాత్కాలికంగా మూసివేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే, ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని సమాచారం. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆస్తి, ప్రాణనష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులకు ఇరాన్ ప్రతీకార

దాడులకు దిగిన తరువాత చమురు ధరలు గణనీయంగా పెరిగాయి.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి వినతిపత్రం అందజేసిన అల్లందేవిచెర్వు సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్

### చిమిర్యాల సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 02(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని అల్లందేవిచెర్వు,చిమిర్యాల గ్రామాలలో గెలిచిన బిజెపి సర్పంచులు వారి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయా గ్రామాల సర్పంచులు సుర్వి సౌజన్య రాజుగౌడ్, ఉప్పల రమేష్ గౌడ్ సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని హైదరాబాద్లోని వారి నివాసంలో కలిసి వినతి పత్రాలు అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ సమస్యలను వివరిస్తూ గ్రామపంచాయతీ పరిధిలోని నాగవారిగూడెం, గొల్లగూడెం గ్రామాలకు బీటీ రోడ్డు లేక ఆ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను పరిష్కరించడం కోసం వెంటనే బీటీ రోడ్డు వేయాలని కోరడం జరిగింది,అదేవిధంగా మా గ్రామంలో 460 రేషన్ కార్డులు ఉన్నా కూడా మా గ్రామ ప్రజలు రేషన్ సరుకులు తెచ్చుకోవడానికి సర్వేల్, కోతులాపురం గ్రామాలకు వెళ్ళవలసిన దుస్తుతి ఉన్నదని,దాని పరిష్కారం కోసం అల్లందేవిచెర్వు గ్రామంలో వెంటనే రేషన్ షాపును ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది,అదేవిధంగా గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని,మహిళా సమాఖ్య భవనం మంజూరు చేయాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కోసం నిధులను కేటాయించాలని, అంగన్వాడి స్కూల్ బిల్డింగ్ కొరకు నిధులను మంజూరు చేయాలని,ఆహార ధాన్యాల నిలువ కోసం ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ భవనం మంజూరు చేయాలని కోరడం జరిగింది. చిమిర్యాల సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్ మాట్లాడుతూ చిమిర్యాల గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం,బీసీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం,స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం,చిమిర్యాల నుండి కోతిలాపురం గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం, వీధిలైట్ల ఏర్పాటుకు సహకరించాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగింది,దానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అతి త్వరలో అల్లందేవిచెర్వు, చిమిర్యాల గ్రామాలలో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించి ఆ రెండు గ్రామాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## ఘనంగా దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు



గట్టుపల్ ప్రభాత సూర్య మార్చి 2 : నల్లగొండ జిల్లా గట్టుప్పల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు ఈరోజు ఘనంగా జరుపుకున్నారు. మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వసంత లక్ష్మి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వి సునీత, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ శశిధర్, నరసింహ, గ్రామపంచాయతీ సిబ్బంది యాదయ్య పాల్గొన్నారు.

## ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు

### హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి



**చౌటుప్పల్. మార్చి 02. ప్రభాత సూర్య:** ప్రజలంతా హోలీ పండుగను సహజసిద్ధమైన రంగులతో, ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలు పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా నిర్వహించుకోవాలని ఏడవ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నేడు హోలీ పండుగను పురస్కరించుకొని ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సంతోషాల నడుమ నిర్వహించుకోవాలని కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి కోరారు.ముఖ్యంగా ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని వారు పేర్కొన్నారు. హోలీ పండుగను సహజసిద్ధమైన రంగులతో ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతిని తెలియజేయాలని సూచించారు.యువత కూడా అన్ని జాగ్రత్తలు పాటించాలని,సోదర భావంతో హోలీ పండుగను జరుపుకోవాలని తెలిపారు.గుర్తు తెలియని వారిపై, ప్రయాణికులపై రంగులు చల్లవద్దని సూచిస్తూ, కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.



## చౌటుప్పల్ లో ఎక్సైజ్ కార్యాలయం ఏర్పాటు చేయాలి ఎమ్మెల్సీకి వినతి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 02(ప్రభాత సూర్య):** చౌటుప్పల్ పట్టణంలో ఎక్సైజ్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి సంఘం నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఎక్సైజ్ సంబంధిత పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని దీనివల్ల లైసెన్సులు పునరుద్ధరణలు ఆలస్యం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చౌటుప్పల్ పరిసర మండలాలకు కూడా పట్టణం కేంద్ర బిందువుగా ఉండడంతో ఇక్కడ కార్యాలయం ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుర్వి నరసింహ,రాములు గీత పనివారల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కండర క్షీణిత బాధితులు 15000 పెన్షన్ ఇవ్వాలి

### ఎమ్మెల్సీ నెలికంటి సత్యంకి వినతి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 02(ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలో లింగం వారి గూడెంలో బస్సు పునరుద్ధరణకు విచ్చేసిన ఎమ్మెల్సీ నెలికంటి సత్యం కి తెలంగాణ వ్యాప్తంగా కండర క్షీణిత బాధితులు 3500 పైచిలుకు ఉన్నారు పక్క రాష్ట్రంలో ఇస్తున్నట్టుగా 15000 పెన్షన్ ఇవ్వాలని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని అలాగే కదల్లేని తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులు మౌలిక సదుపాయాలకు దూరమై ఇబ్బంది పడుతున్న సందర్భంగా చౌటుప్పల్ చుట్టూరా ఉన్న కండరాల క్షీణిత బాధితుల కోసం కొంత స్థలం కేటాయించాలని తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఎస్డిడబ్ల్యూఎస్ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల ఎమ్మెల్సీ నెలికంటి సత్యం కి వినతిపత్రం అందజేయడం జరిగింది.

## ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు హోలీ శుభాకాంక్షలు

### హోలీ అందరి జీవితాలలో కొత్త కాంతులు నింపాలి...

### ఎంజేపీటీ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ బి. శిరీష

**చౌటుప్పల్,మార్చి03, ప్రభాత సూర్య :** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ హోలీ పండుగ అని...ఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి శిరీష అన్నారు. నేడు హోలీ పండుగను పురస్కరించుకొని... రంగుల పండుగ హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు,సంబరాలు, కొత్త రంగులు నింపాలని, అందరి కుటుంబాలు ఆనందోత్సవాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు. అలాగే ఈ వసంతకాలపు పండుగ మీ జీవితాల్లో ఆనందం, జ్ఞానం, విజయంతో పాటు సరికొత్త రంగులు నింపాలని ఆశిస్తున్నానన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండేందుకు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ వెలుగునివ్వాలని కోరుకుంటున్నానని తెలిపారు. విద్యార్థులు చదువుల్లో సరికొత్తపు విజయపు రంగులను అందుకోవాలని ఆకాంక్షించారు.హోలీ పండుగ సమైక్యతకు అద్దం పడుతుందని ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.



# శివన్నగూడ గ్రామ అభివృద్ధి కోసం కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్ రాపోలు యాదగిరి

### శివన్నగూడ అభివృద్ధి పనులపై కలెక్టర్‌కు వినతి

### సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలకు ప్రాధాన్యం

### గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలనే డిమాండ్

### గ్రామ ప్రజల సమస్యలను వివరించిన సర్పంచ్ రాపోలు యాదగిరి

**మర్రిగూడ మార్చి 02 ప్రభాత సూర్య :** శివన్నగూడ గ్రామంలోని మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్, గ్రామంలో అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వివరించారు.

**ప్రధాన డిమాండ్లు:** గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు శివన్నగూడతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



(PHC) ఏర్పాటు గ్రామంలో వర్షాకాలంలో రోడ్లు దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పారిశుధ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని సర్పంచ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా సమీపంలో ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల మాజీ గ్రాజ సభ్యులు మేతరి యాదయ్య పాల్గొని గ్రామాభివృద్ధికి తమ మద్దతు ప్రకటించారు. జిల్లా కలెక్టర్ సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ చేసిన ఈ ప్రయత్నాన్ని గ్రామ ప్రజలు స్వాగతిస్తున్నారు.



## చేనేత రుణమాఫీ నిధులను వెంటనే విడుదల చేయాలి

### బిఆర్ఎస్ మండల కన్వీనర్.ఇడం కైలాసం

**గట్టుపల్ ప్రభాత సూర్య మార్చి 2:** గట్టుప్పల మండల కేంద్రం లో ఈ రోజు చేనేత కార్మికులతో సమావేశమైన గట్టుప్పల మండల బి ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం మాట్లాడుతూ ఎన్నికలలో.చేనేతల 2 లక్షల రుణ మాఫీ చేస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ఎన్నికల తరువాత దానికి లక్షకు కుదించి చేనేతల పట్ల చిన్నచూపు చూస్తున్నారని అన్నారు.ఇచ్చిన లక్ష రూపాయల రుణ మాఫీ కూడా పట్టణ ప్రాంతాలకే పరిమితం చేసే గ్రామీణ ప్రాంత చేనేత కార్మికులకు ఇవ్వలేదని పల్లెలే పట్టుకొమ్మలని మహాత్ముడు చెపితే గాంధీ విగ్రహం పెడతానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పల్లెలను విస్మరించడం అన్యాయమని అన్నారు. వెంటనే రుణ మాఫీ నిధులను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, అదేవిధంగా చేనేత భరోసా, త్రిఫ్ట్ ఫండ్ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నమన్నాడు. ఒకవేళ వెంటనే విడుదల చేయకపోతే త్వరలో ఉద్యమ బాట పడతామని అందులో భాగంగా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమంచేపడతామన్నారు. ఈ కార్యక్రమం లో గంజి పెద్దలు, బడుగు తిమ్మయ్య, నామని గణేశ రవ్వ రాములు సూరేపల్లి బుచ్చయ్య పులిపాటి వెంకటేశం పెదగాని రాములు చెరిపల్లి రమేష్ గుర్రం రాఘవేంద్ర పాల్గొన్నారు.

# బాజా సే ఇండియాలో ఉద్యోగ ఇంటర్వ్యూలు పాల్గొన్న విద్యార్థులు







**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి02:** ఎం బాజా సే ఇండియా 2026 పోటీలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 3, 2026 వరకు నర్సాపూర్‌లోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో విజయవంతంగా సాగాయి.ఎం బాజా సే ఇండియా 2026 ఐదవ రోజు అత్యంత ఆసక్తిగా ఎదురుచూసిన హెచ్‌ఆర్ మీట్ కార్యక్రమంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమలతో విద్యార్థుల అనుసంధానం మరింత బలపడింది. దేశవ్యాప్తంగా వచ్చిన ప్రతిభావంతులైన యువ ఇంజనీర్లతో నేరుగా మమేకమయ్యేందుకు ప్రముఖ సంస్థలు అయిన జెకె టైర్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, టీవీఎస్ మోటార్ కంపెనీ మరియు వర్రోక్ నియామక ప్రక్రియలో పాల్గొన్నారు.ఈ ప్రక్రియలో భాగంగా, ఎం బాజా లో పాల్గొన్న ప్రతి విద్యార్థి బాజా అనే సమగ్ర పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షలో సాంకేతిక పునాది అంశాలతో పాటు సైకోమెట్రిక్ మరియు ఆప్టిట్యూడ్ ఆధారిత ప్రశ్నలు ఉండి, విద్యార్థుల ఇంజనీరింగ్ నైపుణ్యాలతో పాటు వృత్తిపరమైన సిద్ధతను కూడా అంచనా వేయబడింది. బాట్ లో సాధించిన ప్రతిభ ఆధారంగా సంస్థలు అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి, ఆన్‌లైన్ అంచనాలు, గ్రూప్ డిస్కషన్లు, సాంకేతిక ఇంటర్వ్యూలు మరియు హెచ్‌ఆర్ ఇంటర్వ్యూల వంటి పద్ధతిశీల నియామక దశలకు ఆహ్వానించాయి.హెచ్‌ఆర్ మీట్ ద్వారా పరిశ్రమలకు ఇప్పటికే పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్ధమైన ప్రతిభావంతులైన అభ్యర్థుల సమూహం లభించింది. ఫలితంగా విద్యార్థులు ఉద్యోగావకాశాల కోసం మాత్రమే కాకుండా, నేరుగా పరిశ్రమలో స్థానం సంపాదించే అవకాశాన్ని పొందుతున్నారు. బజా సే ఇండియా విద్యార్థుల ఉపాధి అవకాశాలను గణనీయంగా పెంచుతూ, ప్రముఖ ఆటోమోటివ్ తయారీ సంస్థల్లో ప్రభావవంతమైన బాధ్యతలను చేపట్టే దిశగా పైనా చెప్పిన కంపెనీలు బాజా సే ఇండియా లో పాల్గొన్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. అని బాజా సే ఇండియా జాయింట్ కన్వీనర్ డాక్టర్ మురళీకృష్ణ తెలియపరిచారు.కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే పాల్గొన్నారు. డాక్టర్ కెసి వోరా బాజా సే భారతదేశ సలహాదారుగా పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరికి వ్యాయామం అవసరం , కరాటే ఆత్మరక్షణకు అవసరం

## షోటోకాన్ కరాటే అకాడమీ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలి





**ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మిర్యాలగూడ మార్చి 2:( ప్రభాత సూర్య) :** కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సినీ నటులు, షోటోకాన్ అకాడమీ వ్యవస్థపాకులు సుమన్ మిర్యాలగూడలో కరాటేతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్‌ఆర్ కోరారు. మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన కరాటే బెల్టులు, సర్టిఫికెట్ల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సినీ నటుడు సుమన్, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్‌ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్


మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్‌ఆర్ మాట్లాడుతూ విద్యార్థులకి ఆత్మరక్షణ విద్యలను నేర్పించడం ద్వారా ఆత్మధైర్యంతో పాటు, శారీరకంగా మానసికంగా ధృడంగా తయారు అవుతారని ప్రతిఒక్కరిరు తమ పిల్లలకు కరాటే బాక్సింగ్ లాంటి ఆత్మ రక్షణ శిక్షణలు ఇవ్వాలన్నారు. కార్యక్రమం నిర్వహిస్తున్న కౌన్సిలర్ బూడిద సైదులుని అభినందిం చారు.ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ మాట్లాడుతూ స్కూల్స్ లలో కరాటే శిక్షణ ఇస్తూ ప్రోత్సాహమిస్తున్నారన్నారు. జీవితంలో ప్రతిఒక్కరికి వ్యాయామం అవసరం కరాటే కూడ ఆత్మరక్షణకు అవసరమన్నారు. సుమన్ మాట్లాడు తూ విద్యార్థులు చదువుతో పాటు కరాటేలో రాణించాలని సినీ నటుడు సుమన్ అన్నారు. ఆత్మరక్షణకు కరాటే శిక్షణ అవసరమని ఆయన అన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ కాంగ్రెస్ నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి, చిలుకూరు బాలకృష్ణ, గుడిపాటి నవీన్ లు పాల్గొన్నారు.

# టీపీవో ను సస్పెండ్ చేయాలని ధర్నా ....



**ఆలేరు మార్చి 2 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిలో విధులు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి ఇళ్ల నిర్మాణ అనుమతులలో అవక తవకు లకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచే స్తున్న సందర్భంగా ఆయనపై వెంటనే విచారణ జరిపించి సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేస్తూ భారత్ నగర్ కాలనీ ప్రజలు సోమవారం ఆలేరు మున్సిపాలిటీ కార్యలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 8వ వార్డులో నూతనంగా ఇల్లు నిర్మాణం చేస్తున్న వ్యక్తి రోడ్డును ఆక్రమించుకొని ఇల్లు నిర్మాణం చేస్తున్న విషయమై మున్సిపాలిటీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసేప్పటికీ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. టిపిఓ విరస్వామి ఏకపక్షంగా రోడ్డును ఆక్రమించుకొని ఇల్లు నిర్మాణం చేసిన వ్యక్తి వద్ద డబ్బులు తీసుకొని ప్రజలు నడిచే దారికి ఇబ్బందులు గురయ్యే విధంగా వ్యవహరిం స్తున్నారని వారు ఆరోపించారు.ఆయన పై వెంటనే విచారణ జరిపించి చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు జంపాల దశరథ, ఎగ్గిడి సంపత్, ఎగ్గిడి శ్రీనివాస్, చీర శ్రీనివాస్, ఎగ్గిడి పుల్లయ్య, మైల వెంకటేష్, కటకం హరి, కటకం విజయ్, బేతి గణేష్,దయ్యాల సంపత్, ఉమా,లక్ష్మి బాలమని, విమల తదితరులు పాల్గొన్నారు.





# హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి: ఎస్ఐ జగన్

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 02,(ప్రభాత సూర్య ):** ప్రజలంతా హోలీ పండుగను సహజ సిద్ధమైన రంగులతో ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా నిర్వహించుకోవాలని నారాయణపురం ఎస్ఐ జగన్ తెలిపారు. హోలీ పండుగను పురస్కరించుకొని ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువులో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. అలాగే వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి మానుకోవాలని కోరారు. గుర్తుతెలియని వారిపై, ప్రయాణికులపై రంగులు చల్లి వారిని ఇబ్బంది పెట్టవద్దని ఎస్ఐ జగన్ సూచించారు.



# ఇంటర్మీడియట్ పరీక్షకేంద్రాలను పరిశీలించిన: ఆర్డీఓ రామకృష్ణ



**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి02:** మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను సోమవారం ఆర్డీఓ రామకృష్ణ పరిశీలించారు.పట్టణంలోని ఎల్లంకి జూనియర్ కళాశాల అదేవిధంగా టిటివిఆర్ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాలను పరిశీలించి ,పరీక్షలు ప్రశాంతంగా జరిగేవిధంగా చూడాలని ఆయన నిర్వాహకులకు సూచించారు.అలాగే విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సదుపాయం తో పాటు వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ ప్రశాంత వాతావరణం ఉండేవిధంగా తగు జాగ్రత్తలు వహించాలని పరీక్షా కేంద్రాల ఇంచార్జీలకు ఆర్డీఓ సూచించారు.ఆయన వెంట నర్సాపూర్ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఆటో డ్రైవర్లను ఆగం చేయాలని చూస్తే కాంగ్రెస్ పతనం ఖాయమే నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ ఆటో జేఏసీ నియోజకవర్గ ఇన్చార్జి బిక్షపతి



**మునుగోడు ప్రభాత సూర్య మార్చ్ 2:**మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఆటో ఆడ్డ ఏరియాలో ఏర్పాటుచేసిన ఆటో జేఏసీ సమావేశంలో బిక్షపతి మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి 1000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని మాట ఇచ్చిందని రెండు సంవత్సరాలు గడిచిపోయి, మూడో సంవత్సరం గడుస్తున్నా కానీ ఇప్పటివరకు ఆటోలకు న్యాయం చేయలేదని ప్రస్తుతం 16 తారీకు నుంచి జరగబోవు అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ఆటో కార్మికులకు 1000 కోట్ల బడ్జెట్ కేటాయించి ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్ల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో భిక్షం, లింగస్వామి, రాంబాబు, యాదయ్య, మహేష్, శ్రీకాంత్,వెంకన్న, డి వెంకన్న, శంకరయ్య, శంకర్, సైదులు, ఎం శంకర్, శ్రీకాంత్, గణేష్, నరేష్, ఏ గణేష్, శంకర్, యాదగిరి, బి వెంకన్న, అంజయ్య, చంద్రయ్య, దేవరాజ్ తదితరులు ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం,మార్చి 02(ప్రభాత సూర్య ):** ప్రజలంతా హోలీ పండుగను సహజసిద్ధమైన రంగులతో, ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలు పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా నిర్వహించుకోవాలని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు.నేడు హోలీ పండుగను పురస్కరించుకొని ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సంతోషాల నడుమ నిర్వహించుకోవాలని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కోరారు. ముఖ్యంగా ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని వారు పేర్కొన్నారు. హోలీ పండుగను సహజసిద్ధమైన రంగులతో ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతిని తెలియజేయాలని సూచించారు.యువత కూడా అన్ని జాగ్రత్తలు పాటించాలని,సోదర భావంతో హోలీ పండుగను జరుపుకోవాలని తెలిపారు.గుర్తు తెలియని వారిపై, ప్రయాణికులపై రంగులు చల్లవద్దని సూచిస్తూ, సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రజలందరికీ హోలీ శు భాకాంక్షలు తెలియజేశారు.

# ఆలేరులో పీ ఓ డబ్ల్యూ పోస్టర్ ఆవిష్కరణ..



**ఆలేరు మార్చి 2 ప్రభాత సూర్య :** గ్రామీణ ప్రాంతాలలో శ్రామిక మహిళల ఉపాధిని దెబ్బతీయడానికి కారణమైన మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన వీ బీ జీ రాం జీ చట్టానికి వ్యతిరేకంగా మార్చి 1నుండి 8వరకు పీ ఓ డబ్ల్యూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవాలను గ్రామ గ్రామాన విజయవంతంగా జరపాలని ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత పిలుపునిచ్చారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినంకు సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీత మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం శ్రామిక వర్గ మహిళల ఉపాధి ని దెబ్బతీయడానికి పూనుకున్నదని ఆరోపించారు. పనిభారాన్ని మోపుతూ, వారి శ్రమను దోచుకునేందుకు అదనపు పని గంటలు పెంచుతూ, కార్పొరేట్లకు ఊడిగం చేసే విధానాలను అమలు చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మహిళా పోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకముకు పేరు మార్చి, రోజులు పెంచి, బడ్జెట్లో కోతలు విధిస్తూ,రాష్ట్రాలపై ఆర్థిక భారాలను పెంచి క్రమంగా ఆ పథకాన్ని రద్దు చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని ఇది 26 లక్షల కోట్ల ఉపాధి జాబ్ హోల్డర్లకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఉపాధి హామీ పథకంలో అత్యధికంగా పని దొరికేది మహిళలకు, దళిత, ఆదివాసి, గిరిజనులకు మాత్రమేనని ఆ పథకం రద్దు చేస్తే ఆ సామాజిక వర్గ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ సుగుణ,జిల్లా నాయకురాలు మందనపల్లి ఉప సర్పంచ్ పద్మ శశిరేఖ, గడ్డం పద్మ, తమ్మడి మాధవి,ఇక్కిరి మాధవి,కొమ్మిడి లత, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ కు చేరిన 10వ తరగతి ప్రశ్నాపత్రాలు

**మిర్యాలగూడ ,మార్చి 2 :-( ప్రభాత సూర్య):** ఈనెల 14వ తారీకు నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి సెట్ -I ప్రశ్నాపత్రాలు ఈరోజు టౌన్ టు పోలీస్ స్టేషన్ మిర్యాలగూడ నందు మండల విద్యాధికారి ధర్మా నాయక్ మరియు పేపర్ కస్టోడియన్లు గుడిపాటి కోటయ్య , బొడ్డు సైదులు ల ఆధ్వర్యంలో చీఫ్ సూపరింటెంట్ మరియు డిపార్ట్మెంటల్ అధికారుల సమక్షంలో డిపాజిట్ చేసి లాకప్ కు తాళం వేసి సీలువేయనైనది

## శ్రీ మహాదేవుని ఆలయం లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహణ...



**పటాన్చెరు మార్చ్ 2 ప్రభాత సూర్య :** మహా శివరాత్రి సందర్భంగా పటాన్చెరు చైతన్య నగర్‌లోని శ్రీ మహాదేవుని ఆలయంలో పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడిబియ్యం అన్నాన్ని ప్రసాదంగా భక్తులకు పంపిణీ చేశారు. భారీ ఎత్తున భక్తులు తరలివచ్చి ప్రసాదాన్ని స్వీకరించి “ఓం నమశ్శివాయ” నామస్మరణతో ఆలయాన్ని కిటకిటలాడించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తలు గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకుంది. కమిటీ అధ్యక్షులు గంగిశెట్టి రామకోటి, జాయింట్ సెక్రటరీ కొమరగూడెం వెంకటేష్ మాట్లాడుతూ, ఉదయం నాలుగు గంటల నుంచే భక్తులు భారీగా తరలివచ్చారని తెలిపారు. ఉదయం నుంచే స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించామని పేర్కొన్నారు.

## ఈద్గా, ఖబరస్తాన్ ల వద్ద పారిశుధ్య పనులను పరిశీలించిన: ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ మార్చి 2:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డలోని ముస్లిం మైనారిటీల ఈద్గా, ఖబరస్తాన్ సోమవారం సందర్శించి పారిశుధ్య పనులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ముస్లిం మైనారిటీ నాయకులతో కలిసి పనులను పరిశీలించారు. రంజాన్ పర్వదినం వరకు పరిసరాలు పరిశుభ్రం చేసి ఇవ్వాలని సూచించారు. సోమవారం ఉదయం ఈద్గాలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులతో అల్పాహార సమయంలో ముచ్చటించారు. ఎమ్మెల్యే వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ షేక్ జిందా, కౌన్సిలర్లు ఎండి.హమీదుద్దీన్ మోయిజ్, ఎంఎ.సలీం, ఎండి.ఫారూఖ్ అల్తాఫ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్లా, ఎండి.అయూబ్, ఇమ్రాన్, మాజీ కౌన్సిలర్ ఎండి.జానీ, నాయకులు అమిర్ షరీఫ్, వసీం, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణలు పాల్గొన్నారు.




## హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్

**చౌటుప్పల్, మార్చి 02, ప్రభాత సూర్య:** ప్రజలంతా హోలీ పండుగను సహజ సిద్ధమైన రంగులతో ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా నిర్వహించుకోవాలని చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ తెలిపారు. హోలీ పండుగను పురస్కరించుకొని ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువులో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. అలాగే వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి మానుకోవాలని కోరారు. గుర్తుతెలియని వారిపై, ప్రయాణికులపై రంగులు చల్లి వారిని ఇబ్బంది పెట్టవద్దని సిఐ మన్మధకుమార్ సూచించారు.

## హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

### చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్,మార్చి 02, ప్రభాత సూర్య :** ప్రజలు హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హోలీ పండుగను పురస్కరించుకొని పట్టణ ప్రజలకు మున్సిపాలిటీ పాలకవర్గం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ చోటుచేసుకో కుండా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు . ముఖ్యంగా పట్టణ ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు.యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు.ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతిని తెలియజేయాలని సూచించారు. గుర్తు తెలియని వారిపై, ప్రయాణాలు చేస్తున్న వారిపై రంగులు చల్లవద్దని సూచిస్తూ, పుర చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు

### హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### అల్లందేవి చెరువు సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 02(ప్రభాత సూర్య ):** ప్రజలంతా హోలీ పండుగను సహజసిద్ధమైన రంగులతో, ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమా ణాలు పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా నిర్వహించుకోవాలని అల్లం దేవి చెరువు సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ అన్నారు.నేడు హోలీ పండుగను పురస్కరించుకొని ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదా యాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటుచేసుకోకుండా సంతోషాల నడుమ నిర్వహించుకోవాలని సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ కోరారు.ముఖ్యంగా ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహిం చుకోవాలని, రసాయన రంగులను ఉపయోగిం చవద్దని వారు పేర్కొన్నారు. హోలీ పండుగను సహజసిద్ధమైన రంగులతో ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతిని తెలియజేయాలని సూచించారు.యువత కూడా అన్ని జాగ్రత్తలు పాటించాలని,సోదర భావంతో హోలీ పండుగను జరుపుకోవాలని తెలిపారు.గుర్తు తెలియని వారిపై, ప్రయాణికులపై రంగులు చల్లవద్దని సూచిస్తూ, సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షునిగా-చిలువేరు శంకర్ .. ప్రధాన కార్యదర్శి-చిలువేరు సాయిబాబా



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 02(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షునిగా: చిలువేరు శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు చిలుగారి శంకర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కుమ్మరి బాంధు మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు, దేవాలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రధాన కార్యదర్శి: చిలువేరు సాయిబాబా ఉపాధ్యక్షులుగా: చిలువేరు రమేష్ కోశాధికారిగా: శెట్టి శివకుమార్ సహాయ కార్యదర్శులు: చిలువేరు రమేష్ (వీరేశం) చిలువేరు గణేష్ప్రచార కార్యదర్శిగా: చిలువేరు మురళి సభ్యులుగా: చిలువేరు భూపాల్, చిలువేరు రమేష్, ఓరుగంటి లింగస్వామి, బొడ్డుపల్లి గణేష్, బొడ్డుపల్లి శివకుమార్, చిలువేరు శంకర్, చిలువేరు శివకుమార్, చిలువేరు శివలింగం, చిలువేరు మణి తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

## గూడెం ప్రజలకు పల్లె వెలుగు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్సీ

### బస్ సౌకర్యం కల్పించిన ఎమ్మెల్సీ సత్యం.. కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు

సంస్థాన్ నారాయణపురం ,మార్చి 02(ప్రభాత సూర్య): మునుగోడు నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం మండలం లింగవారి గూడెం గ్రామానికి గత కొన్ని నెలల నుండి బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం దృష్టికి గ్రామస్థులు తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్సీ వెంటనే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారు. సోమవారం రోజు బస్సు సౌకర్యాలు కమ్యూనిస్టు నాయకులతో గ్రామస్థులతో కలిసి పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా మునుగోడు నుండి లింగవారిగూడెం వరకు ఎమ్మెల్సీ బస్సులో ప్రయాణం చేశారు.. కొంపెల్లి పాఠశాలకు వెళ్లే విద్యార్థులు మాకు ఉదయం బస్సు లేక అనేక ఇబ్బందులు పడ్డామని బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా మాకు పాఠశాలకు వెళ్లడానికి ఇబ్బందుల లేకుండా చేశారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లింగవారిగూడెం గ్రామస్తులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఆర్టిసి డిఎం ను



శాలువాలతో ఘనంగా సన్మానించారు..తదనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.


## హోలీ పండుగ ఎందుకు జరుపుకుంటారు..?

# పండుగ ప్రత్యేకత ఏంటి..?

**ఆలేరు మార్చి 2 ప్రభాత సూర్య:** హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది రంగుల పండుగ మాత్రమే కాకుండా అనేక పురాణ కథలతో ముడిపడి ఉంది. శివుడి కామదహనం, హోలిక దహనం, రాధాకృష్ణుల రంగుల ఆటలు ఈ పనులకు ప్రత్యేకతను పొందాయి. హోలీ సామాజిక ఐక్యత, ఆనంద సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది. ప్రతి పండుగకు ఓ ప్రత్యేకత ఉంటుంది. కొన్ని వ్యవసాయ పనులకు సంబంధించిన మరికొన్ని ఋతువుల మార్పును చూచిస్తాయి. పకృతిని కొలిచే పండుగలుంటే, కుటుంబ బంధాలను దాటే పండగలు ఉంటాయి. హోలీ మాత్రం వీటి అన్నిటికంటే భిన్నం. ఇది పూర్తిగా సామాజికమైన పండుగ ఇందులో ప్రత్యేకమైన పూజలు కంటే రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకోవడం ముఖ్యంగా భావిస్తారు. హోలీ గురించి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. ముఖ్యంగా మూడు కథలు ప్రచుర్యంలో ఉన్నాయి. కామ దహనం కథ తెలుగు నాట హోలీని కామదానం లేదా కాముడీ పౌర్ణమి గా పిలుస్తారు. పురాణాల ప్రకారం తారకాసురుడు అనే రాక్షసుడు తన అమితబలంతో ఋషులను ,ప్రజలను బంధించసాగాడు. అతనికి శివుని సంతానం చేత మాత్రమే మరణం జరుగుతుందని వరం ఉండటంతో అతనికి అడ్డుకట్ట వేయటం కష్టమైంది. శివుడు దీర్ఘకాలం తపస్సులో ఉండటంతో పార్వతిని ఆశీర్వదించేందుకు కాముడు తన ప్రేమ బాణాన్ని ప్రయోగించాడు. తపస్కు భంగం కలిగిన శివుడు కోపంతో తన మూడో కన్నును తెరిచాడు. దాంతో కాముడు బస్మయ్యాడు. ఈ ఘటన గుర్తు చేసుకుంటూ హోలీ పండుగ నాడు కామదహనం నిర్వహిస్తారు. హోలిక దహనం కథ... ఈ కథ హిరణ్యకశివుడు ప్రహ్లాదుని చుట్టూ తిరుగుతుంది. హిరణ్యకశివుడు విష్ణు ద్వేషిగా ఉండగా అతని కుమారుడు ప్రహ్లాదుడు పరమ విష్ణు భక్తుడు ప్రహ్లాదుడిని మార్చాలని చేసిన అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయి. చివరికి హిరణ్యకశిపుడు అతన్ని అతను మార్చాలని నిర్ణయించాడు. హిరణ్యక శివుని చెల్లెలు హోలికాకు అగ్ని దహింపజాలదనే వరం ఉండేది. ఆమె ప్రహ్లాదుని ఒడిలో కూర్చొని మంటల్లో కాల్చాలని ప్రయత్నించింది. కానీ ప్రహ్లాదుడిని విష్ణు మూర్తి రక్షించగా హోలికా దహనమైంది. ఈ సంఘటనకు గుర్తుగా హోలికి ముందు రోజు హోలికా దహనం జరుపుతారు. రాధాకృష్ణ హోలీ కథ.... కృష్ణుడు చిన్నప్పుడు నల్లగా ఉండేవాడు. కానీ రాధాదేవి తెల్లని ఛాయతో ఉండేది. కృష్ణుడు తన తల్లి యశోదను దీనిపై ప్రశ్నించగా ఆమె ఎలాంటి రంగులోకైనా నీవు నీ స్నేహితులతో కలిసి రంగులు చల్లుపోవచ్చని చెప్పింది. దీంతో కృష్ణుడు గోపికలపై రంగులు చల్లడం ప్రారంభించాడు. అప్పటినుంచి హోలీ పండుగను రంగుల ఆటగా జరుపుకుంటున్నారు. ఉత్తగా భారతదేశంలోని మధుర బృందావన్ ప్రాంతాల్లో హోలీ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. హోలీ రంగుల పండుగ మాత్రమే కాదు.. అనేక పౌరాణిక కథలతో ముడిపడి ఉంది. భారతీయ సంస్కృతిలో భోగి. హోలీ లాంటి పండుగలు ఆనందాన్ని, ఐక్యతను పెంచే విధంగా రూపొందాయి. ఈ పండుగలో రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకోవడం ఆనవాయితీగా మారింది. హోలీ అంటే పది ఒక్కరికి ఇష్టమైన పండుగ.



హోలీ శుభాకాంక్షలుతో
గుండు మధుసూదన్
ఇండిపెండెంట్
జర్నలిస్ట్..



## ఎంజేపీటీలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

**చౌటుప్పల్,మార్చి 2, ప్రభాత సూర్య:** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు అని ఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి శిరీషఅన్నారు. సోమ వారం చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ పాఠశాల, కళాశాలలో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఏటిపి షబానా బేగం ,ఉపాధ్యాయులతో కలసి ప్రిన్సిపాల్ బి శిరీష ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసశీ నిరంతరం పోరాడుతూ శాసనసభ్యులుగా, శాసనసభ స్పీకర్ గా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కామ దహనం కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 02( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్థానిక రామాలయం దేవాలయం ముందు కామ దహనం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రత్యేక పూజ నిర్వహించి కామ దహనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రామాలయ దేవస్థాన అధ్యక్షులు వడ్డేపల్లి రాములు సాగర్, వార్డు మెంబర్లు పందుల యాదగిరి గౌడ్, సూరపల్లి వెంకటేష్, సభావాత్ రఘు, బల్గురి శివ, పట్నం బాలకృష్ణ, కట్ల వనజ భాస్కరాచారి, చిలువేరు రమాదేవి శంకర్, మహమ్మద్ హలీమా యూసుఫ్ ఖాన్, సింగపంగా ప్రశాంతి రమేష్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆస్పత్రి శానిటైజేషన్ వర్కర్స్ ను వేధిస్తున్న నర్సుపై చర్య తీసుకోవాలని సబ్ కలెక్టర్కు వినతిపత్రం


**మిర్యాలగూడ ,మార్చి 2:-( ప్రభాత సూర్య):** ఆసుపత్రి సిబ్బందిని వేదిస్తున్న నర్స్ పై చర్యలు తీసుకోవాలని సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కు సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో శానిటైజషన్ వర్కర్స్ గా గత 30 సంవత్సరాల నుండి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ లు వెయ్యి రూపాయల నుండి జీతం తీసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇప్పటికీ కనీస వేతనం లేకున్నా రోజుకు 300 రూపాయలు కూలి పడిన హాస్పిటల్లో పనిచేస్తూ శానిటేషన్ సెక్యూరిటీ పేషంట్ కేర్ లో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కనీసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కులాలను చూడకుండా గత రెండు నెలల నుండి నర్సుగా పనిచేయవలసిన స్వర్ణలత శానిటరి వర్కర్ల మీద సూపర్వైజర్ అంటూ వర్కర్లను బాగా ఇబ్బందులకు గురిచేస్తుందన్న విషయాన్ని సూపరింటెండెంట్ దృష్టికి తీసుకుని పోగా సూపరింటెండెంట్ కూడ స్వర్ణలత చెప్పింది వినాలని ఇష్టముంటే పని చేయండి లేకపోతే పొండని ఇబ్బందులకు గురి చేస్తున్నారు నర్సుగా పనిచేయాల్సిన స్వర్ణలత నేను డిసిహెచ్ బంధువుని నన్ను ఎవరు ఏమి చేయలేరు మీ ఇష్టం ఉంటే పని చేయండి లేకుంటే వెల్లిపోరని ఆమె నోటికి ఎంత మాట వస్తే అంత బూతులు తిడుతున్నారని వారన్నారు కనీసం పనిచేసే వర్కర్లకు వయసు, మర్యాద స్వర్ణలత ఇవ్వట్లేదని అంతేకాకుండా పనిచేసే వర్కర్ల దగ్గరికి పోయి వారి దగ్గర చీపురుతో ఊడుస్తున్న వారి చేతిలో ఏమి ఉన్నా కాలుతో తన్నుతున్నదనీ వారన్నారు సెలవు తీసుకోవాలని ఆమెని అడిగితే నా ఇష్టం వచ్చినప్పుడు నేను ఇస్తాను కానీ మీరు అనుకున్నప్పుడు సెలవులు ఇవ్వను అని బెదిరిస్తున్నది వారన్నారు నువ్వు ఎక్కువ తక్కువ మాట్లాడితే నీ ఆధార్ కార్డు తీసుకుని రండి మీకు వయసు ఎక్కువ ఉన్నదా లేదా అని వర్కర్లను భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. వయసు ఎక్కువ ఉంటే మిమ్మల్ని అందరిని తీసేస్తానని బెదిరిస్తున్నదని వర్కర్లు చెప్పుకోలేక మానసిక క్షోభ అనుభవిస్తున్నారని స్వర్ణలత నర్సు పేషెంట్లకు ట్రీట్మెంట్ వదిలిపెట్టి ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ మీద అజమాయిషీ చేస్తూ అందరిని ఇక్కడి నుండి పంపించాలని ఆమె ప్రయత్నాలు కొనసాగిస్తున్నారూ. ఇప్పటికే సూపర్వైజర్ గా పని చేసిన నాగయ్య ఆమె టార్చర్ తట్టుకోలేక అందులోనుండి వెళ్లిపోయినాడని వారన్నారు చాలా జూనియర్ గా ఉన్న నాగరాజును ఆమె కింద పనికి పెట్టుకుని ఆయన చెప్పిన మాయమాటలు విని మిగతా వారిని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. విషయాన్ని వైద్య విధాన పరిషత్ కోటి హైదరాబాద్ మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి వచ్చి పూర్తిస్థాయిలో పరిశీలన చేసి అందులో పని చేస్తున్న ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ ను కాపాడాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, మండల సమితి సభ్యులు గోగుల యాదగిరి, ఎస్కే షమీం, సాలె జగన్ ఎస్కే.రహీం పాల్గొన్నారు




## హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**

**చౌటుప్పల్,మార్చి 02, ప్రభాత సూర్య :** ప్రజలు హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హోలీ పండుగను పురస్కరించుకొని మున్సిపాలిటీ పట్టణ, గ్రామ, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ చోటుచేసుకోకుండా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా పట్టణ ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతిని తెలియజేయాలని సూచించారు. గుర్తు తెలియని వారిపై, ప్రయాణాలు చేస్తున్న వారిపై రంగులు చల్లవద్దని సూచిస్తూ ఆకుల ఇంద్రసేనారెడ్డి ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.



## కోదాడ – జడ్చర్ల హైవే తుంగపాడు యుటర్న్ వద్ద బైకును ఢీకొన్న కారు చికిత్స పొందుతూ మృతి

**మిర్యాలగూడ, మార్చి 2:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం లో కారు ఢీకొని ఒకరు మరణించారు. రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు తుంగపాడు గ్రామానికి చెందిన పగడాల మధుసూదన్ (36) ఆదివారం రాత్రి ఇంటి సామాన్లు తీసుకువచ్చేందుకు తన బైక్ పై బైటికి వెళ్తూ కోదాడ – జడ్చర్ల హైవే యుటర్న్ వద్ద మూలమలుపు తిరుగుతుండగా త్రిపురారం నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న కారు బైక్ ను బలంగా ఢీకొట్టడంతో మధుసూదన్ తీవ్ర గాయాల గురయ్యాడు. వెంటనే చికిత్స నిమిత్తం మిర్యాలగూడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్సకు హైదరాబాద్ కు తరలిస్తుండగా సోమవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో మృతి చెందాడు. మృతుని భార్య పగడాల సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలున్నారు.



## ప్రశాంతంగా హోలీ పండుగను జరుపుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్...

**ఆలేరు మార్చి 03. ప్రభాత సూర్య:** ప్రజలంతా హోలీ పండుగను ప్రశాంతంగా సంతోషంగా నిర్వహించుకోవాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి



భాస్కర్ అన్నారు.నేడు హోలీ పండుగను పురస్కరించుకొని ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని కోరారు.

ముఖ్యంగా ప్రజలు రసాయన రంగులను ఉపయోగించవద్దని వారు తెలిపారు. హోలీ పండుగను సహజసిద్ధమైన రంగులతో ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలన్నారు.యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని తెలిపారు. చిన్న పిల్లలను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని అన్నారు.యువత కూడా అన్ని జాగ్రత్తలు పాటించాలని,సోదర భావంతో హోలీ పండుగను జరుపుకోవాలని తెలిపారు. ప్రయాణికులపై , ముఖ పరిచయం లేని వారిపై రంగులు చల్లవద్దని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## హోలీ పండుగను సురక్షితంగా, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలి: సీఐ యాలాద్రి..



**ఆలేరు మార్చి 2 ప్రభాత సూర్య:** డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి: ఆలేరు సీఐ యాలాద్రి. ప్రజలు హోలీ పండుగను ఆనందభరితంగా, సురక్షిత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలని సీఐ సూచించారు.హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరఫున భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. యువకులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ , స్టంట్లు చేయడం, ముగ్గురు లేదా నలుగురు ఒకే వాహనంపై ప్రయాణించడం ప్రమాదకరమని,వీటిపై కఠినంగా వ్యవహరిస్తామన్నరు. మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, హెల్మెట్ లేకుండా ప్రయాణించొద్దని అన్నారు. హోలీ రోజున మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులపై, వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మహిళలను వేధించడం, గొడవలు సృష్టించడం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. హోలీ అనంతరం స్నానాల కోసం చెరువులు, కాల్వలు, అధిక నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలు, లోతైన నీటిలోకి వెళ్లడం ప్రమాదకరమని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలందరూ పరస్పర గౌరవంతో, ఇతర మతాల వారిని గౌరవిస్తూ మతసామరస్యంతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఐ యాలాద్రి విజ్ఞప్తి చేశారు. అలాగే హోలీ పండుగను పురస్కరించుకొని ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆలయ నిర్మాణానికి 50 లక్షలు విరాళం

### పట్టణంలో హాట్‌టాపిక్ గా మారిన బీఆర్ ఎస్ నేత రాజ్‌కుమార్

### హర్షం వ్యక్తం చేస్తున్న ఆలయ సిబ్బంది, ప్రజలు

పటాన్ చెరు: కన్న తల్లిదండ్రులు, పుట్టిన ఊరు నాకేమిచ్చిందని నిట్టూరుస్తున్న ఈ రోజుల్లో ... కన్నవారు గౌరవం తెచ్చే విధంగా బ్రతకాలి. పుట్టిన ఊరుకు చేతనైయినంత వరకు సాయం చేయాలనే అనే దృఢ సంకల్పంతో బీఆర్ ఎస్ నేత, కాల్వగడ్డ రాజ్‌కుమార్ ముందుకు సాగుతున్నారు. రాజ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పఠాన్ చెరువు నియోజకవర్గం, ముత్తంగి డివిజన్, కర్ధనూర్ గ్రామంలో పురాతన శ్రీ సిద్ధి వినాయక స్వామి ఆలయం ఎంతో ప్రాచీనమైనది. కాగా వందల ఏళ్ల చరిత్రకలిగినప్పటికి అభివృద్ధికి నోచుకోక శిథిలాస్థలకు చేరుకుంది. దీంతో దాతల కోసంఆలయ సిబ్బంది, గ్రామస్తులు ఎంతో మందిని కలుస్తున్న సరైన స్పందన రాకపోవడంతో వారు గురయ్యారు. దీంతోఆలయ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. యూకేజీ నుండి 9 వ తరగతి వరకు చదివిన కర్ధనూరు గ్రామం తనకు సొంత గ్రామం లాటిందని భావించి చరిత్ర కలిగిన సిద్ధి వినాయక ఆలయ పునర్నిర్మాణం కోసం గ్రామస్థులతో పాటు ఆలయ నిర్మాణం బాధ్యతలో నేను సైతం చేయికలుపుతానంటూ రాజ్ కుమార్ ఫౌండేషన్ చైర్మన్ కాల్వగడ్డ రాజ్ కుమార్ ముందుకొ ఏకంగా 50లక్షల విరాళాన్ని ప్రకటించి నియోజకవర్గంలోనే హాట్‌టాపిక్‌గా నిలిచారు.






## విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలవాలి

### విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాలను సాధించాలి...

### గ్రీన్ గ్రోవ్ లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం...

### ధారావత్ సూర్యం, జితేందర్ రెడ్డి

### పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి

### పాఠశాల డైరెక్టర్ లక్ష్మి




**చౌటుప్పల్, మార్చి 2, ప్రభాత సూర్య :** విద్యార్థులు రానున్న వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం గ్రీన్ గ్రోవ్ స్కూల్స్‌లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమమును ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్బిఐ ఎస్సీ, ఎస్టీ అధ్యక్షులు దారావత్ సూర్యం, తెలంగాణ టీవీ కేబుల్ జేఏసీ ప్రెసిడెంట్ జితేందర్ రెడ్డి లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ బండి వీణ అనీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులు ధారావత్ సూర్యం, జితేందర్ రెడ్డి లు మాట్లాడుతూ... విద్యార్థులకు త్వరలో 10వ తరగతి పరీక్షలు జరగనున్నందువల్ల ఎంతో మక్కువతో ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు.పాఠశాల ఎల్లప్పుడూ వారి విజయాలను గర్వంగా స్వాగతిస్తుందని పేర్కొన్నారు. కష్టపడితే అసాధ్యం అనేది లేదని ,పట్టుదలతో లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. యువత భవిష్యత్తు దేశ భవిష్యత్తు అని, నైతిక విలువలు పాటిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. వేదికను ఆకర్షనీయంగా అలంకరించి సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు, పాటలు వంటి ప్రదర్శనలతో సందడిగా విద్యార్థులు నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలో తమ అనుభవాలు గురువులతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పరీక్షలలో రాణించాలని ఆశీర్వదించారు. చివరగా విద్యార్థులు తమ గురువులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ భావోద్వేగ క్షణాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ లక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ కు పిర్యాదు రోడ్లపై తోపుడు బండ్ల వల్ల ట్రాఫిక్ సమస్యలు

### ప్రజావాణి కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ జాయింట్ కమిషనర్ క్రిష్ణ కుమారి కి ఫిర్యాదు చేస్తున్న చిత్రం

### బీసీ విభాగం రాష్ట్ర నాయకుడు గట్ట రవీంద్ర



ఎల్బీనగర్, ప్రభాత సూర్య : వీధి వ్యాపారులు వందల సంఖ్యలో రోడ్లపై తోపుడు బండ్లు ఏర్పాటు చేయడం వల్ల సర్వీస్ రోడ్డు పూర్తిగా రద్దీగా మారాయని కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర నాయకుడు గట్ట రవీంద్ర (హైటెక్ రాము)పేర్కొన్నారు. ఆర్కే పురం డివిజన్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ నుంచి చైతన్యపురి వరకు ఉన్న సర్వీస్ రోడ్డు ఇరుపకళ తోపుడు బండ్లు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని సోమవారం ఎల్బీనగర్ జోన్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కృష్ణకుమారి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 9వ తేదీన కూడా సరూర్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ కు కూడా ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. సర్వీస్ రోడ్డుతో పాటు నాగోలు కొత్తపేట మహాలక్ష్మి, ఓమ్ని ఆసుపత్రి రోడ్డులో తెల్లవారుజాము నుంచి ఉదయం 9:30 గంటల వరకు వందలాది పండ్ల వాహనాలు రోడ్డుపైనే వ్యాపారాలు చేస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల కోసం వెళుతున్న విద్యార్థులకు మహాలక్ష్మి థియేటర్, ఓమ్ని ఆసుపత్రి, బి జె ఆర్ భవన్, చైతన్యపురి, సర్వీస్ రోడ్ల వద్ద తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. పండ్ల వ్యాపారుల వాహనాల వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతుండడంతో ఇంటర్ విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోలేకపోతున్నారని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నడిరోడ్డుపై ప్రతిరోజు కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తూ ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్న వాహనాలు, వెంటనే తొలగించాలని, భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజావాణిలో విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

## విద్యుత్‌వినియోగంలో నయా రికార్డ్

### సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణలో విద్యుత్ వినియోగం గరిష్ఠ స్థాయికి చేరుకుంది.విద్యుత్ వినియోగంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నయారికార్డ్ సొంతం చేసుకుంది. ఒక్క రోజులోనే 6,267 మెగావాట్ల విద్యుత్ను కాల్చేశారు. దీనికి కారణంగా ఎండల తీవ్రత పెరగటమేనని టీజీఎన్?పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడించారు. రానున్న రోజుల్లో మరింత విద్యుత్ వినియోగం ఉంటుందని అందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.. ఈసారి ఫిబ్రవరి రెండో వారం నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 8 తర్వాత నుంచే ఎండలు భగ భగ మండుతున్నాయి. మధ్యాహ్నం సమయానికి కాలు బయట పెట్టలేని పరిస్థితి. ఇక రాత్రి సమయాల్లో తీవ్రమైన ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగింది. విద్యుత్ వినియోగంలో సరికొత్త రికార్డులు నమోదవుతున్నాయి. టీజీఎన్?పీడీసీఎల్ చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా ఫిబ్రవరి చివరి వారంలో శనివారం గరిష్ట విద్యుత్ డమాండ్ 6,057 మెగావాట్లు నమోదు కాగా మరికొన్ని గంటల్లోనే అది సైతం బ్రేక్ అయింది. . టీజీఎన్?పీడీసీఎల్ చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. రోజురోజుకు ఎండలు మండిపోతుండటంతో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరుగుతోందని వెల్లడించారు. అయినా సరే ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు తాము ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.డిమాండ్ ఎంత పెరిగినా విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా విద్యుత్ అందించేందుకు సంస్థ పూర్తిగా సమాయత్తమై ఉందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఉన్నతాధికారుల పర్యవేక్షణ, దిశానిర్దేశంతో తెలంగాణ విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే తమ లక్ష్యమని అన్నారు.కాగా ఈ ఏడాది వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఇప్పటికే ఐఎండీ స్పష్టం చేసింది. మార్చి చివరి వారం నుంచి మే వరకు వడగాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా హైదరాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక



# విటమిన్ బి7 ఉండే ఈ ఆహారాలను తీసుకోండి..



మెరిసే, అందమైన, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. దీని కోసం ఎన్నో రకాల ప్రయత్నాలు కూడా చేస్తూ ఉంటారు. ఖరీదైన నూనెలను, సీరమ్ లను వాడడం, హెయిర్ ప్యాక్ లను వాడడం వంటివి కూడా చేస్తూ ఉంటారు. అయినప్పటికీ చాలా మంది వారు కోరుకున్న జుట్టును పొందలేకపోతున్నారు. జుట్టు అందంగా, ఆరోగ్యవంతంగా ఉండాలంటే హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడడంతో పాటు పోషకాహారాన్ని తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. జుట్టు పెరుగుదలకు విటమిన్ బి7 ఎంతో అవసరం. దీనిని బయోటిన్ అని కూడా పిలుస్తారు. జుట్టు, చర్మం, గోళ్ల ఆరోగ్యానికి ఈ విటమిన్ ఎంతో అవసరం. శరీరానికి విటమిన్ బి7 తగినంత అందినప్పుడు మాత్రమే జుట్టు ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి.

**కోడిగుడ్లు, బాదంపప్పు..**

జుట్టు ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు జుట్టు సమస్యలు ఎక్కువగా ఉన్నవారు బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. కనుక బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహరాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో గుడ్డు కూడా ఒకటి. ఇది జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. గుడ్డును ఉడికించి తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. బాదంపప్పులో కూడా బయోటిన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన కొవ్వులు అంది జుట్టు మెరుస్తుంది. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలో బయోటిన్ తో పాటు బీటాకెరోటీన్ సమృద్ధిగా ఉంటుంది. వీటిని తినడం వల్ల తలచర్మ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

**పాలకూర, చేపలు..**

ఆహారంలో భాగంగా పాలకూరను తీసుకోవడం వల్ల అందమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. పాలకూరను తీసుకోవడం వల్ల బయోటిన్ తో పాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవి జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. సాల్మన్ చేపలను తీసుకోవడం వల్ల జుట్టు అందంతో పాటు ఆరోగ్యం కూడా పెరుగుతుంది. వీటిలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు తల చర్మాన్ని తేమగా ఉంచడంతో పాటు జుట్టు మెరిసేలా చేస్తాయి. పొద్దు తిరుగుడు గింజలు కూడా జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో సహాయపడతాయి. వీటిలో బయోటిన్ తో పాటు విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇవి రెండు కూడా జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి.

**మటన్ లివర్, పుట్ట గొడుగులు..**

ఇక అవకాడోలు కూడా పుష్కలంగా బయోటిన్ ను కలిగి ఉంటాయి. వీటిలో ఉండే ఆరోగ్యవంతమైన కొవ్వులు జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి. మటన్ లివర్ ను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలంగా బయోటిన్ లభిస్తుంది. దీంతో జుట్టు ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు పెరుగుదల కూడా వేగంగా ఉంటుంది. అరటిపండ్లల్లో కూడా తగిన మోతాదులో బయోటిన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల జుట్టు బలంగా తయారవుతుంది. పుట్టగొడుగులు కూడా జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో బయోటిన్ తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల జుట్టు మూలాలు దెబ్బతినకుండా ఉంటాయి. ఈ విధమైన ఆహారాలను తీసుకోవడం వల్ల జుట్టు రాలడం తగ్గడంతో పాటు అందమైన, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి !

మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అడపాదడపా గంజాయిని, ఇతర మత్తు పదార్థాలను పట్టుకుంటున్నా..అదేమంత పెద్ద మొత్తంలో కాదని తెలుస్తోంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విస్తరిస్తోంది. రోజూ ఎక్కడోచోట దాడుల్లో మత్తు పదార్థాలను పట్టుకుంటూనే ఉన్నారు. అయినా రవాణా ఆగడం లేదు. దొరికిన వారిని ఎన్‌కౌంటర్ చేస్తే తప్ప రవాణా ఆగదేమో అన్న ఆందోళన కలుగుతోంది. నిరుద్యోగులు దీనిని ఓ ఉపాధిగా ఎంచుకోవడం వల్లనే రవాణా సులభంగా మారింది. దీనికితోడు దీంతో డబ్బులు కూడా బాగా రావడంతో యువత దీనిని ఉపాధిగా ఎంచుకుని ఈ ఉచ్చులో దిగుతున్నారు. దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టాల్సి ఉంది. యువత పెడమార్గం పట్టకుండా వారికి ఉపాధి చూపాలి. స్కూలుస్థాయిలోనే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. కాలేజీల్లో నిఘా పెంచాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా పరిస్థితికి అడ్డుకట్ట పడడం లేదు. ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడి దుర్మార్గాలకు దిగుతున్నారు. మత్తు మనిషిలోని విచక్షణను హరించి వేస్తోంది. ఎలాంటి దారుణాలకు దారి తీస్తుందో చెప్పటానికి అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇటీవల జరిగిన బాలిక హత్యాచార దుర్మార్గం ఓ హెచ్చరిక కావాలి. ఇదొక్కటే కాదు ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. మత్తులో ఓ మైనార్ బాలికను కొందరు సామూహిక అత్యాచచరం చేసారు. అభంశుభం తెలియని పసిపాపను చిదిమేసిన ఘటనలో కులవర్ధన్ అనే దుర్మార్గుడు ఆత్మహత్ చేసుకున్నా సంతోషించడానికి లేదు. నెల్లూరు నగరంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే- పెంచలయ్య అనే ప్రజాకళాకారుడిని గంజాయి మూక పొట్టన పెట్టుకొంది. నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సౌమ్యను ఈ ఏడాది జనవరిలో మత్తు మాఫియా కారుతో గుద్ది, ప్రాణాలు బలిగొంది. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు హత్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న దారుణ ఉదంతాలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అంటకాగుతూ ఈ ముఠాలు తమ దౌర్జన్యాలను చెలాయిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి. పైపై చర్యలతో ఈ గంజాయి సామ్రాజ్యం నశించిపోదని గ్రహించాలి. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఖచ్చితమైన కార్యాచరణ రూపొందించాలి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో సంబంధం ఉన్న ముఠాలను పార్టీల నుంచి వెలివేయాలి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న గంజాయి సామ్రాజ్యాన్ని సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా ఒంటరిపాటు చేసినప్పుడే ? దాని నియంత్రణ, నిర్మూలన సాధ్యమవుతుంది. ఈ ఘటన యువతలో మార్పు తీసుకుని వస్తుందని అనుకోవడం భ్రమే అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాల విచ్చలవిడి వినియోగం ఆందోళన కలిగించేలా ఉంది. దాని నియంత్రణకు,నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా లాభం లేకుండా పోతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసపెట్టి ఈ తరహా దారుణాలు జరుగు తున్నందుకు కఠిన చర్యలు తీసుకోకపోవటం క్షంతవ్యం కాదు. వరుసగా జరుగుతున్న చాలా నేరాల వెనుక మత్తు, మాదకద్రవ్యాలు విపరీతంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వాలు గుర్తించాలి. నిందితుల ప్రాణాలు తీసేస్తోనో, జైల్లో వేస్తోనే, లేదా వారే తీసుకుంటేనో ఈ సమస్యకు పరిష్కారం దక్కదు. విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకోవాలి. కూకటివేళ్లతో సహా పెకలించాలి. దానికి నిరంతరమైన, నిర్దిష్టమైన కార్యాచరణతో ప్రభుత్వాలు నిచేయాలి. అవసరమైతే ఉభయ తెలుగు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలోనూ, దేశంలోనూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పన్నెండేళ్ల వయసు పిల్లలు మొదలుకొని యువకుల వరకూ ఎక్కువగా వినియోగిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలై జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయి. మత్తు బానిసలను ఆ ఊబి నుంచి బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ.15 వేల కోట్ల ఖర్చువుతుందని ఒక అంచనా. చికిత్సకు వెళ్లకుండానే కొందరు మత్తులనే కుప్పకూలి పోతున్నవారు దేశంలో 2003 – 2013 మధ్య పోలీసు తనిఖీల్లో రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కేజీల మాదకద్రవ్యాలు పట్టుబడితే- తరువాతి పదేళ్ల కాలంలో అంటే 2014 - 2025 మధ్య కాలంలో రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు దొరికాయి. విచ్చలవిడిగా పెరుగుతున్న మత్తు ద్రవ్యాల వినియోగానికి ఈ గణాంకాలు ఒక ఉదాహరణ. దొరికిన మాదకద్రవ్యాలే ఇంత పెద్దఎత్తున ఉంటే దేశమంతా విస్తరించి వినియోగమైనది ఎంత ఉంటుందో ఊహించవొచ్చు! మాదకద్రవ్య వినియోగం తొలుత సరదాగా మొదలై, ఉత్తేజం ఇస్తున్నట్టుగా అనిపించి, తరువాత మనిషి సర్వ శారీరక వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుంది. మత్తుకు బానిసయ్యేలా మార్చేసి, విచక్షణను, వివేచనను చంపేస్తుంది. సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని, మనిషిని మృగంలా మార్చేస్తుంది. ఫలితంగా తీవ్రమైన నేరాలూ, దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు అస్తవ్యస్త మవుతున్నాయి. ముఖ్యంగా నైజీరియాన్స్ వీసా గడవువ ముగిసినా ఇక్డే తిష్టవేసి మత్తు వ్యాపారం చేస్తున్నారు. వీరిని ముందుగా గుర్తించాలి. మత్తు పదార్థాల రవాణను అరికట్టేందుకు ఆపరేషన్ చేపట్టాల్సిందే. ఇందుకోసం పెద్ద ఎత్తున బలగాలను వినియోగించాలి. యువతను కాపాడుకోవడానికి ఎంత కఠినమైన చర్యలకైనా వెనకాడరాదు.



# ఏపీలో మరో కొత్త రైల్వే స్టేషన్ రెడీ



ఆంధ్రప్రదేశ్‌లో నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో భాగంగా కనిగిరి కొత్త రైల్వే స్టేషన్ సిద్ధమైంది. పదేళ్లుగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్టు కూటమి ప్రభుత్వ చొరవతో ఊపందుకుంది. అత్యాధునిక సౌకర్యాలతో సిద్ధమైన ఈ స్టేషన్‌కు ట్రయల్ రన్ జరగనుంది. ఈ నడికుడి - శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్ పూర్తయితే ప్రయాణ సౌకర్యం మెరుగుపడి, హైదరాబాద్-తిరుపతి మధ్య ప్రయాణ సమయం తగ్గుతుంది. పదేళ్లుగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్టు పనులు కూటమి ప్రభుత్వం చొరవతో ఊపందుకున్నాయి. ప్రకాశం జిల్లాలో పనులు చకచకా పూర్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ఆ సమస్యలను పరిష్కరించారు. కొత్తూరు దగ్గర రైల్వే స్టేషన్ నిర్మాణం కూడా పూర్తయింది. దీంతో కనిగిరి ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరనుంది. ఈ రైల్వే లైన్ పూర్తయితే ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుంది. ఈ రైల్వే లైన్ నిర్మాణం చాలా వేగంగా ముందుకు సాగుతోంది. అత్యాధునిక సౌకర్యాలతో కనిగిరి వరకు పనులు దాదాపుగా సిద్ధమయ్యాయి. గత పదేళ్లుగా ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దీనికి ప్రాధాన్యత ఇచ్చి పనులు వేగవంతం చేసింది.కనిగిరి రైల్వే స్టేషన్ ఆధునిక సౌకర్యాలతో సిద్ధమైంది. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రయాణికులు సులభంగా స్టేషన్‌కు చేరుకునేలా ప్రత్యేకంగా సీసీ రోడ్డును నిర్మించారు. స్టేషన్ చుట్టూ విశాలమైన సర్క్యులేటింగ్ ఏరియాను అందుబాటులోకి తెచ్చారు. దీనివల్ల ప్రయాణికులు ఎంతో సౌకర్యవంతంగా రాకపోకలు సాగించవచ్చు. కనిగిరి, పామూరు మండలాల మధ్య 50 కిలోమీటర్ల మేర నిర్మాణ పనులు చాలా వేగంగా పూర్తి చేశారు రైల్వే అధికారులు. దీంతో నడికుడి నుంచి కనిగిరి ప్రాంతం వరకు రైలు ఇంజిన్‌తో ట్రయల్ రన్ నిర్వహించారు. దీంతో మూడు దశాబ్దాలుగా కనిగిరి ప్రజలు ఎదురు చూస్తున్న కల త్వరలో నెరవేరనుంది. కనిగిరి మండలంలోని యడవల్లి, పోలవరం, కలగట్ల దగ్గర రైల్వే స్టేషన్లు, సిబ్బంది క్వార్టర్ల పనులు కూడా పూర్తయ్యాయి. వాస్తవానికి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఐదేళ్ల క్రితమే రైలు కూత వినిపించాల్సి ఉన్నా.. గత ప్రభుత్వం పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. భూములు, ఇళ్ల స్థలాలు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వలేదు.. ఇతర సమస్యలను పరిష్కరించడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు వచ్చాయి. స్టేషన్‌లో హైలెవల్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేశారు. ప్రయాణికుల భద్రత కోసం కాప్ సబ్‌టైప్ షెల్టర్లు నిర్మించారు. అవసరమైన చోట్ల నీటి కుళాయిలను కూడా ఏర్పాటు చేశారు. ప్రయాణికులు సేదతీరేందుకు విశ్రాంతి గది, టికెట్లు బుక్ చేసుకోవడానికి బుకింగ్ కౌంటర్ సిద్ధంగా ఉన్నాయి. స్టేషన్ ముందు భాగంలో పోర్టికో, అందమైన ల్యాండ్‌స్కేపింగ్ కూడా ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. కనిగిరి రైల్వే స్టేషన్‌కు ట్రయల్ రన్‌గా రైలు రానుందని రైల్వే శాఖ డిప్యూటీ సీఈ తెలిపారు. గత నెలలో కూడా గూడ్సు రైలు కనిగిరి ప్రాంతానికి వచ్చింది. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన సామాగ్రిని తీసుకొని వచ్చింది. ఈ రైలు ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ నుంచి బయలుదేరింది. ఇందులో రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఉంది. ఈ సామాగ్రిని కనిగిరి స్టేషన్‌లో దించారు. అక్కడి నుంచి నిర్మాణ స్థలాలకు తరలించారు. ఈ రైలు రాకతో స్థానికుల్లో ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైలును చూసి వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ రైల్వే లైన్ నిర్మాణంఈ ప్రాంత అభివృద్ధికి కీలక ముందడుగు. ఈ లైన్ పూర్తయితే, ప్రయాణికులకు, సరుకు రవాణాకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. కనిగిరితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కూడా ఇది ఎంతో ప్రయోజనకరంగా మారుతుంది. నడికుడి - శ్రీకాళహస్తి మధ్య కొత్త రైల్వే లైన్‌లో భాగంగా ప్రకాశం జిల్లాలో పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఇప్పటికే దర్శి, పొదిలి రైల్వే స్టేషన్‌లు సిద్ధం అయ్యాయి.. కనిగిరి రైల్వే స్టేషన్ పనులు కూడా పూర్తి చేసి ట్రయల్ రన్‌కు సిద్ధమయ్యారు. నడికుడి నుంచి ప్రకాశం జిల్లా వరకు దాదాపు 80 నుంచి 90శాతం వరకు పనులు పూర్తి చేశారు. ఆ తర్వాత నెల్లూరు జిల్లాలో పనులు చేపట్టనున్నారు. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లేవారికి సౌకర్యంగా ఉంటుంది. అంతేకాదు ప్రయాణ సమయం, దూరం కూడా తగ్గుతుంది అంటున్నారు

# తమ్ముళ్ల ధిక్కార స్వరం

ఏపీలో టీడీపీకి కంచుకోట లాంటి నియోజకవర్గాలు చాలానే ఉన్నాయి. గతంలో కాంగ్రెస్, వైసీపీ గాలిలోనూ గెలిచిన సీట్లు ఉన్నాయి. అలాంటి నియోజకవర్గాల్లో ఉండి కూడా ఒకటి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఉండి నియోకవర్గంలో టీడీపీ వరుస విజయాలు దక్కించుకోవడమే కాదు. 2004లో తప్ప..ఎప్పుడూ అక్కడ పార్టీ ఓడింది లేదు. క్షత్రియులకు బలమైన సెగ్మెంట్‌గా ఉన్న ఈ నియోజకవర్గంలో ఎప్పుడూ సైకిల్‌దే హవా. పార్టీ ఆవిర్భావం నుంచి ఇక్కడ పాగా వేసేందుకు వైసీపీ చేయని ప్రయత్నాలు లేవు. గత ఎన్నికల్లో అభ్యర్థిని మార్చి లాస్ట్ మూమెంట్‌లో వైసీపీ నుంచి వచ్చిన రఘురామ కృష్ణరాజుకు టీడీపీ సీటు ఇచ్చినా..ప్రజలు సైకిల్ పార్టీకే పట్టం కట్టారు.నియోజకవర్గంలో టీడీపీ నేతల ధిక్కార స్వరం చర్చనీయాంశంగా మారింది. ఏకంగా రఘురామ కృష్ణరాజు తీరుపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. ఎమ్మెల్యే కమ్..ఉప సభాపతిగా ఉన్న రఘురామ కృష్ణరాజు వైఖరిని తప్పుబడుతూ..ఒకరిద్దరు టీడీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఆయన ఒంటెత్తు పోకడలకు పోతున్నారని..రఘురామ తీరుతో పార్టీలో ఐక్యత దెబ్బతింటోందని కొందరు లీడర్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తూ చర్చకు దారితీశారు. రఘురామ ముందు నుంచి టీడీపీలో పనిచేసిన నేత కాకపోవడంతో ఇక్కడ తెలుగు తమ్ముళ్లు అసంతృప్తి రాగం ఎత్తుకున్నట్లు చర్చ జరుగుతోంది. వాస్తవానికి గతంలో ఎప్పుడూ టీడీపీలో పని చేయలేదు రఘురామ కృష్ణరాజు. బిజినెస్‌మెన్‌గా వెరీ పాపులర్. ఆ తర్వాత వైసీపీలో, బీజేపీలో తిరిగి వైసీపీలో పనిచేసి 2019లో ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత కొన్నాళ్లకే వైసీపీ అధిష్టానంతో గిట్టక అసంతృప్తి రాగం వినిపిస్తూ వచ్చారు. జగన్ సర్కార్ హయాంలో ఆయన కేసులు కూడా ఫేస్ చేశారు. ఆ తర్వాత టీడీపీకి దగ్గరవుతూ వచ్చారు. ఫైనల్‌గా 2024కు ముందు రఘురామ కృష్ణరాజు టీడీపీలో చేరారు. నరసాపురం ఎంపీ టిక్కెట్ ఆశించినా కూటమి పొత్తులో అది బీజేపీకి ఇచ్చారు. దీంతో ఉండి సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని..టీడీపీ రఘురామ కృష్ణరాజుకు టికెట్ ఇచ్చింది.అయితే వైసీపీ నుంచి వచ్చిన రఘురామ కృష్ణ తన అనుచరులను..గతంలో వైసీపీలో పనిచేసిన నేతలను ప్రోత్సహిస్తూ వారికే పదవులు కట్టబెడుతున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. వైసీపీ నుంచి వచ్చిన వారికి నామినేటెడ్ పదవులు కట్టబెడుతూ, పార్టీ కమిటీల్లోనూ ఇతర పార్టీల నేతలకు అవకాశాలు ఇస్తున్నారని..సీనియర్ నేతలను పట్టించుకోవడం లేదని..టీడీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొత్తూరి వెంకటేశ్వరరాజు అలిగేషన్స్ చేస్తున్నారు. రఘురామను వ్యతిరేకిస్తే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తన కొడుకు రాజకీయ అరంగేట్రం కోసం రఘురామ కృష్ణరాజు ఇప్పటినుంచే తన వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారని కూడా చెప్తున్నారు. దీంతో ఉండి టీడీపీలో పరిణామాలపై అధిష్టానం దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.అయితే ఏ పార్టీలో అయినా ఏ నియోజకవర్గంలో అయినా కొత్త, పాత లొల్లి కామన్. పార్టీ అన్నాక సమస్యలు..పదవుల దగ్గర పేచీ కూడా ఉండనే ఉంటుంది. సీనియర్ లీడర్ల అసంతృప్తి కూడా ఉండనే ఉంటుంది. వాటిన్నింటిని సామరస్యంగా పరిష్కరించుకుంటే నో ప్రాబ్లమ్. పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను సాల్వ్ చేసుకోవచ్చు. కానీ కొందరు నేతలు..బహిరంగ విమర్శలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఇలా తెలుగు తమ్ముళ్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తే ప్రత్యర్థులకు అస్త్రాలు అందించినట్లు అవుతుందని అంటున్నారు. అటు ఏపీ డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న రఘురామ కృష్ణరాజుకు సొంత నియోజకవర్గంలో లీడర్ల నుంచి అసంతృప్తి సెగ తగలడం చర్చనీయాంశంగా మారింది. అధికార పార్టీలో ప్రముఖ నేతగా ఉన్న ఆయనపై సొంత పార్టీ నేతలే తిరుగుబావుటా ఎగరవేయడం కలకలం రేపుతోంది. రఘురామ తీరుతో టీడీపీని నమ్ముకుని ఉన్న కార్యకర్తలు, నాయకులు ఆగమైపోతున్నారని, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలగజేసుకోవాలని కోరుతున్నారు స్థానిక నేతలు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.